www.aksharadarbar.com
మంగళవారం 16, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :64 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

దేశంలో మార్పు తీసుకురావాలి

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- హామీలను తుంగలో తొక్కిన మోడీ ప్రభుత్వం
- కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి
- వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఇన్చార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి

03

నామినేషన్ల ప్రక్రియకు సహకరించాలి

- 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- అభ్యర్థుల ఖర్చు రూ.95లక్షలకు మించొద్దు
- వరంగల్ లోక్ సభ నియోజకవర్గం ఆర్వో, కలెక్టర్ ప్రావీణ్య

04



తగ్గేదేలే..

విమర్శలే అస్త్రాలుగా ప్రత్యర్థుల ఎన్నికల ప్రచారం

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పొలిటికల్ వార్ రసవత్తరంగా మారుతుంది. రాష్ట్రంలోని మరే పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో లేని రీతిలో ఇక్కడ ఎన్నికల ప్రచారం ఆసక్తి రేపుతుంది. ప్రత్యర్థులు ఎన్నికల ప్రచారంలో తమ పార్టీల విధి విధానాల కంటే ఎక్కువగా విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యర్థులపై విమర్శలనే ప్రచార అస్త్రాలుగా సంధిస్తున్నారు. తగ్గేదేలే.. అనే విధంగా వ్యక్తిగత విమర్శల దాడిలో పోటీ పడుతున్నారు. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ లో రీ ఎంట్రీ కావడంతో విమర్శల జడి మరింత పెరిగింది. మంగళవారం రాజయ్య స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిపై నిప్పులు చెరగడం మొదలుపెట్టారు. రాజకీయాల్లో కడియం శ్రీహరిని మించిన ద్రోహి లేడని విరుచుకుపడ్డారు. బిడ్డా ఇక కాస్కో... మన ఇద్దరి మధ్య కబడ్డీ.. కబడ్డే అన్నారు. తగ్గేదేలే అంటూ తొడలు చరిచి శ్రీహరికి సవాల్ విసిరారు. కడియం శ్రీహరి అక్రమ ఆస్తులకు ఆయన కూతురు

02

కావ్య, ఆమె భర్త నజీర్ బినామీలని ఆరోపించారు. మరో అడుగు ముందుకేసి తనకు లొంగని వాళ్లను ఎన్ కౌంటర్ చేయించిన దుర్మార్గుడు కడియం శ్రీహరి అని తాటికొండ రాజయ్య ధ్వజమెత్తారు. అంతేకాదు నువ్వు పేకాట ఆడుతూ దొరికితే నిన్ను పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టలేదా..? శ్రీహరిని ఉద్దేశించి అన్నారు. తాడికొండ రాజయ్య తోపాటు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కడియం శ్రీహరి మంగళవారం ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని రూ.వందల కోట్లు సంపాదించిన వ్యక్తి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. దళితబంధులో తాటికొండ రాజయ్య, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి కమీషన్లు తీసుకున్నట్లు నిరూపిస్తానని, నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా? అంటూ పల్లా రాజేశ్వర్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇలా వరంగల్ పార్లమెంట్ ఎన్నికలు రసవత్తరంగా మారి అందరి దృష్టి ఆకర్షిస్తోంది. - అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

- తాటికొండ బీఆర్ఎస్ లో రీఎంట్రీతో పెరిగిన విమర్శలకు పదును
- లొంగని వాళ్లను ఎన్ కౌంటర్ చేయించిన దుర్మార్గుడని కడియంపై రాజయ్య ధ్వజం
- పేకాడుతూ దొరికిన శ్రీహరిని ఠాణాలో కూర్చోబెట్టారని ఆరోపణ
- రాజయ్య దళిత బంధు కమీషన్లు తీసుకున్నాడన్న కడియం
- లిఫ్ట్ ఇరిగేషన్ లో ఎమ్మెల్యే పల్లా కమీషన్లు తీసుకున్నాడని ఫైర్
- నిరూపించకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్
- కొనసాగుతున్న అరూరి, కావ్య తదితరుల విమర్శలు
- అందరి దృష్టిని ఆకర్షిస్తున్న వరంగల్ లోక్ సభ స్థానం

వెలువడిన సివిల్స్ ఫలితాలు

03

మూడో ర్యాంక్ సాధించిన తెలంగాణ బిడ్డ అనన్యరెడ్డి

ముస్తాబైన ఆలయాలు

భద్రాచలంలో కళ్యాణానికి భారీ ఏర్పాట్లు

03

ఛత్తీస్‌గఢ్ లో భారీ ఎన్‌కౌంటర్

- కాల్పుల్లో 29 మంది మావోయిస్టుల మృతి
- బీఎస్ఎఫ్ ఇన్ స్పెక్టర్, ఇద్దరు జవాన్లకు గాయాలు
- ఘటన స్థలంలో ఏకే 47లు, ఇతర ఆయుధాలు స్వాధీనం
- అటవీ ప్రాంతంలో కొనసాగుతున్న కూంబింగ్

03

పార్లమెంట్ ఎన్నికలవేళ పొరుగున ఉన్న ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో వరుస ఎన్ కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల కాలంలో వేరు వేరుగా జరిగిన ఎన్ కౌంటర్లలో పలువురు మావోయిస్టులు అసువులు బాసారు. తాజాగా మంగళవారం ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీకి భారీ నష్టం వాటిల్లింది. 29 మంది మావోయిస్టులు మరణించినట్లు తెలిసింది. కాంకేర్ జిల్లాలోని చోటెబైథియా పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్పర్ అటవీ ప్రాంతంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. పొద్దుపోయే వరకు కూంబింగ్ కొనసాగుతూనే ఉంది. - కాంకేర్, అక్షర దర్బార్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

తగ్గేదేలే..!

విమర్శలే అస్త్రాలుగా ప్రత్యర్థుల ఎన్నికల ప్రచారం

- తాడికొండ బీఆర్ఎస్ లో రీఎంట్రీతో పెరిగిన విమర్శలకు పదును
- లొంగని వాళ్లను ఎన్ కౌంటర్ చేయించిన దుర్మార్గుడని కడియంపై రాజయ్య ఫైర్
- పేకాడుతూ దొరికిన శ్రీహరిని ఠాణాలో కూర్చోబెట్టారని ఆరోపణ
- రాజయ్య దళిత బంధు కమీషన్లు తీసుకున్నాడన్న కడియం
- లిఫ్ట్ ఇరిగేషన్ లో ఎమ్మెల్యే పల్లా కమీషన్లు తీసుకున్నాడని ఫైర్
- నిరూపించకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్
- కొనసాగుతున్న అరూరి, కావ్య విమర్శలు
- అందరి దృష్టిని ఆకర్షిస్తున్న వరంగల్ లోక్ సభ స్థానం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధిలో పొలిటికల్ వార్ రసవత్తరంగా మారుతుంది. రాష్ట్రంలోని మరే పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో లేని రీతిలో ఇక్కడ ఎన్నికల ప్రచారం ఆసక్తి రేపుతుంది. ప్రత్యర్థులు ఎన్నికల ప్రచారంలో తమ పార్టీల విధి విధానాల కంటే ఎక్కువగా విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యర్థులపై విమర్శలనే ప్రచార అస్త్రాలుగా సంధిస్తున్నారు. తగ్గేదేలే.. అనే విధంగా వ్యక్తిగత విమర్శల దాడిలో పోటీ పడుతున్నారు. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ లో రీ ఎంట్రీ కావడంతో విమర్శల జడి మరింత పెరిగింది. మంగళవారం రాజయ్య స్టేషన్ గణపురం ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిపై నిప్పులు చెరగడం మొదలుపెట్టారు. రాజకీయాల్లో కడియం శ్రీహరిని మించిన ద్రోహి లేదని విరుచుకుపడ్డారు. బిడ్డా ఇక కాస్కో... మన ఇద్దరి మధ్య కబడ్డి.. కబడ్డే అన్నారు. తగ్గేదేలే అంటూ తొడలు చరిచి శ్రీహరికి సవాల్ విసిరారు. కడియం శ్రీహరి అక్రమ ఆస్తులకు ఆయన కూతురు కావ్య, ఆమె భర్త నజీర్ బినామీలని ఆరోపించారు. మరో అడుగు ముందుకేసి తనకు లొంగని వాళ్లను ఎన్ కౌంటర్ చేయించిన దుర్మార్గుడు కడియం శ్రీహరి అని తాటికొండ రాజయ్య ధ్వజమెత్తారు. అంతేకాదు నువ్వు పేకాట ఆడుతూ దొరికితే నిన్ను పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టలేదా.. ? శ్రీహరిని ఉద్దేశించి అన్నారు. తాటికొండ రాజయ్య తోపాటు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కడియం శ్రీహరి మంగళవారం ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని రూ.వందల కోట్లు సంపాదించిన వ్యక్తి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. దళిత బంధులో తాటికొండ రాజయ్య, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి కమీషన్లు తీసుకున్నట్లు నిరూపిస్తానని, నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా? అంటూ పల్లా రాజేశ్వర్ రెడ్డికి సవాల్ విసిరారు. అదే లిఫ్ట్ ఇరిగేషన్ లో తాను ఒక్క రూపాయి కమీషన్ తీసుకున్నట్లు నిరూపిస్తే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని శ్రీహరి అన్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యతోపాటు ఇక్కడి ముఖ్య నేతలు తమ ప్రత్యర్థులపై విమర్శలకు పదును పెట్టారు. గతంలో బీఆర్ఎస్ లో కలిసి పనిచేసిన నేతలే ప్రధాన రాజకీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి ప్రత్యర్థులుగా బరిలోకి దిగడంతో ప్రస్తుతం వరంగల్ లోక్ సభ స్థానం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.



పల్లా, తాటికొండ తోడు దొంగలు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఇద్దరూ తోడు దొంగలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్, వేలేరు మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో శ్రీహరి బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ నేతల మాటలకు దీటుగా శ్రీహరి వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని వందల కోట్లు సంపాదించిన వ్యక్తి రాజేశ్వర్ రెడ్డి అని ఆరోపించారు. వందల కోట్ల ఆస్తులు ఉండొచ్చు కానీ నన్ను విమర్శించే స్థాయి కాదన్నారు. రూ.104 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్ వద్ద కమీషన్ తీసుకున్న చరిత్ర పల్లాది అన్నారు. దళిత బంధులో రాజయ్య కమీషన్ తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కమీషన్లు తీసుకున్నట్లు నిరూపిస్తే శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తావా అని పల్లాకు సవాల్ విసిరారు. అదే లిఫ్ట్ ఇరిగేషన్ లో నేను ఒక్క రూపాయి కమీషన్ తీసుకున్నట్టు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కడియం అన్నారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడకు నీ బ్రతుకంతా నాకు తెలుసని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని యూనివర్సిటీ, మెడికల్ కాలేజీలు తెచ్చుకోలేదా అని పల్లాను ప్రశ్నించారు. సొంత తమ్ముడికి కాంట్రాక్టు ఇప్పించి పల్లా బంధు ప్రీతి ప్రదర్శించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తమ్ముడిపై కేసు నమోదైన విషయం వాస్తవం కాదా అన్నారు. భూ కబ్జాలు చేశాడని పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కూడా కేసు నమోదైందని గుర్తు చేశారు. 'పల్లా రాజేశ్వర్ రెడ్డి ఓ దొంగ రాజయ్య మరో దొంగ.. ఇద్దరూ తోడుదొంగలు.. తోడుదొంగలు వస్తున్నారు జాగ్రత్త' అంటూ కడియం అన్నారు. మరో కార్యక్రమంలో కడియం బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ పై విమర్శలు చేశారు. భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్ల రూపాయలు, ఆస్తులు సంపాదించారని విమర్శించారు. టీడీపీ హయాంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు అరూరి సామాన్య కార్యకర్త అని గుర్తు చేశారు. రమేష్ ను క్లాస్ వన్ కాంట్రాక్టర్ ను చేసింది తానే నని పేర్కొన్నారు. మండలానికి ఒక గెస్ట్ హౌస్ కట్టుకొని, రమేష్ చేసిన భూ దందాలు ప్రజలందరికి తెలుసని మండిపడ్డారు.

కడియం రాజీనామా చేయాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దమ్ముంటే కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రేవంత్ సర్కార్ ను మేం పడగొట్టవల్సిన అవసరం లేదని.. త్వరలోనే బీజేపీ పడగొట్టబోతుందని వ్యాఖ్యానించారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని సవాల్ విసిరారు. శ్రీహరి కారణంగానే తాను పాలకుర్తిలో ఓటమి చెందినట్లు పేర్కొన్నారు. తనను ఒడగొట్టుకున్న పాపానికి పాలకుర్తి ప్రజలు ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో కడియంను మించిన ద్రోహి లేడన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఏడుసార్లు గెలిచిన చరిత్ర తనదన్నారు. నాలుగు సార్లు ఓడిన కడియం ఒక్కసారి ఓడిన తనపై విమర్శలు చేయడానికి సిగ్గులేదా అని ధ్వజమెత్తారు. నువ్వు ఎక్కడ పుట్టినావు, ఎక్కడ పెరిగినావు, నీ కులం ఏంటి? నీ జీవిత చరిత్ర మొత్తం త్వరలోనే బయటపెడతా అని ఎర్రబెల్లి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నడిపే పరిస్థితి లేదన్నారు. ఒక్క పథకం కూడా అమలు చేసే పరిస్థితి లేదని విమర్శించారు. రాష్ట్రంలో పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను పీడించి దోసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ మొత్తం దివాలా తీసిందన్నారు.

'బిడ్డా ఇక కాసుకో...'

మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ తాటికొండ రాజయ్య తనదైన శైలిలో రాజయ్య విమర్శలు గుప్పించారు. మంగళవారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో రాజయ్య కడియం టార్గెట్ గా మాట్లాడారు. స్టేషన్ ఘనపూర్ లో అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని తొడ కొట్టి సవాల్ విసిరారు. 'బిడ్డా ఇక కాసుకో.. మన ఇద్దరి మధ్య కబడ్డీ.. కబడ్డే' అనే స్వరం పెంచి మాట్లాడటం అందరిని ఆశ్చర్యపరిచింది. తగ్గేదేలే అంటూ.. దమ్ముంటే చర్చకు రా అని అన్నారు. విదేశాల్లోని కడియం శ్రీహరి అక్రమ ఆస్తులకు కావ్య, ఆమే భర్త నజీర్ లే బినామీలని ఆరోపించారు. ఇక్కడ దోచుకున్న డబ్బులతో మలేషియా, సింగపూర్ లో అక్రమ ఆస్తులు కూడబెట్టారని ధ్వజమెత్తారు. హవాలా రూపంలో డబ్బు విదేశాలకు తరలించారని అన్నారు. తనకు లొంగనివాళ్లను ఎన్ కౌంటర్ చేయించిన దుర్మార్గుడు కడియమని ఆరోపించారు. మంత్రిగా ఉన్నప్పుడు డీఈవోల బదిలీల్లో రూ.2 కోట్లు, లింగంపల్లి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ వద్ద రూ.6 కోట్లు లంచం తీసుకున్నాడని పేర్కొన్నారు. పేకాడుతూ దొరికితే పోలీస్ స్టేషన్ లో కూర్చోబెట్టలేదా అని కడియంను సూటిగా ప్రశ్నించారు. సోషల్ వెల్ఫేర్ మంత్రిగా అమాయక పిల్లల పొట్టకొట్టి కోట్లు దోసుకున్న నీచ చరిత్ర శ్రీహరిది అన్నారు.

కావ్యది గుంటూరు..

బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్



వరంగల్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా అని బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా వివిధ వేదికలపై రమేష్ కడియం లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. కావ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు చెందిన ముస్లిం మతం వ్యక్తిని పెళ్లి చేసుకున్నారని, గుంటూరు జిల్లాకు చెందిన కావ్య వరంగల్ లో ఓటు వేయమని ఎలా ప్రజలను అడుగుతారని ప్రశ్నించారు. ఆమె కడియం కావ్య కాదు మహమ్మద్ కావ్య అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నుంచి ఓడిపోవడానికి శ్రీహరే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆరూరి భూ కబ్జాలు..

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కడియం కావ్య ఫైర్

మంగళవారం భూపాలపల్లిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కడియం కావ్య మరోసారి బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రమేష్ భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ దందాలతో ఎందరో పేదల కన్నీటికి కారకుడు అయ్యాడని ఆరోపించారు. అనేక రకాలుగా అవినీతికి పాల్పడి కోట్లు కూడా పెట్టాడని ధ్వజమెత్తారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

దేశంలో మార్పు తీసుకురావాలి

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- హామీలను తుంగలో తొక్కిన మోడీ ప్రభుత్వం
- కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి
- వరంగల్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఇన్చార్జీ రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బీఆర్ఎస్ పార్టీని ఓడించి తెలంగాణలో ప్రజలు మార్పు తీసుకువచ్చారని, ఇదేవిధంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింO కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశంలో మార్పు తీసుకురావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్ లో వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అథోగతి పాలుచేసిందని ధ్వజమెత్తారు. దేశ సంపదను ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేశామని ఆరో గ్యారంటీని ఎన్నికల తర్వాత అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందనీయుడని కొనియాడారు. విద్యావంతురాలు, సామాజిక సేవకురాలు కడియం కావ్యను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ హయాంలోనే సింగరేణి పరిరక్షణ

ఎంపీ అభ్యర్థి కడియం కావ్య

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సింగరేణి సంస్థ పరిరక్షించబడిందని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి డిస్మిస్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే యోచనలో ఉందని, ఇది ప్రజలు గ్రహించాలని అన్నారు. మీ ఇంటి ఆడ బిడ్డగా ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థిగా అరూరి రమేష్ ఎన్నో కబ్జాలకు పాల్పడ్డాడని ఆమె ఆరోపించారు.

లక్ష మెజార్టీ తీసుకురావాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు లక్ష మెజార్టీ తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. మైలారం శివారులో రూ.250 కోట్లతో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ విద్యాసంస్థల భవన సముదాయాన్ని త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. మందారి పేట గుట్టల్లో అక్రమంగా నెలకొల్పిన కంకర మిషన్లను సీజ్ చేయిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటా

పరకాల ఎమ్మెల్యే రేవూరి

కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు.

అక్షర దర్బార్, పరకాల : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు భాషబోయిన ఐలయ్య, బాల్నె రఘుపతి, ఇంటి రమణారెడ్డి, ఇంటి రాజిరెడ్డి, పిల్లల రవీందర్ తోపాటు 50 మంది బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుడ్లె మనహోల్ రావు, ధర్మారం గ్రామ అధ్యక్షుడు గడాల రమేష్, నాయకులు పెద్దబోయిన రవీందర్, నారగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సది, వీరేషం, పాలడుగుల జైపాల్, యాదండ్ల ప్రశాంత్, పల్లె నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు.

పరకాల మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, జిల్లా నాయకులు రంజాన్ అలీ, కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆరో వార్డు బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ మోతే రాజయ్య, 6వ వార్డు యూత్ అధ్యక్షుడు ఉడుత శివ యాదవ్, టీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు ముదిగొండ భిక్షపతి, ముదిగొండ రఘు, కొండపల్లి రాజు, వెంకటయ్య, కుమార్, రాజు, రాజయ్య, రాంబాబు, చందు, తిరుపతి, రాజు, నరేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

దుగ్గొండి, అక్షర దర్బార్ : బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మందపల్లి పీఎస్ఎస్ చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం గిర్నిబావి సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. పార్టీలో కొందరు స్వార్థపరులు పార్టీ పేరుతో అనేక భూకబ్జాలకు, అక్రమార్కులకు పాల్పడుతూ పార్టీకి చెడ్డ పేరు తీసుకొచ్చేలా వ్యవహరిస్తున్నా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పట్టించుకోకుండా వ్యవహరించడం ఎంతో బాధించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యవహరించే తీరు నచ్చకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఛత్తీస్ గడ్‌లో భారీ ఎన్ కౌంటర్

- 29 మంది మావోల హతం

- బీఎస్ఎఫ్ సిబ్బందికి గాయాలు

అక్షర దర్బార్, కాంకేర్ : ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మంగళవారం భారీ ఎన్ కౌంటర్ జరిగింది. కాంకేర్ జిల్లాలోని చోటేబైథియా పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్పర్ అటవీ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. కాల్పుల్లో 29 మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. బీఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్, ఇద్దరు జవాన్లు గాయపడగా వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. తూటాల శబ్దాలతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. సార్వత్రిక ఎన్నికల వేళ భారీ ఎన్ కౌంటర్ జరగడం ఆ ప్రాంత వాసులను భయభ్రాంతులకు గురిచేసింది. ఘటన స్థలంలో ఏకే47, రైఫిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్ కౌంటర్ జరిగినట్లు కాంకేర్ జిల్లా ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ధ్రువీకరించారు

వెలువడిన సివిల్స్ ఫలితాలు

- మూడో ర్యాంక్ సాధించిన తెలంగాణ బిడ్డ అనన్యరెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్ : అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగుల ఎంపిక కోసం నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్ష– 2023 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను యూపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. మొత్తం 1016 మందిని ఎంపిక చేసినట్లు యూపీఎస్సీ ప్రకటించింది. ఆదిత్య శ్రీవాస్తవ జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. రెండో ర్యాంక్ అనిమేశ్ ప్రధాన్ కైవసం చేసుకోగా, తెలుగు విద్యార్థిని దోనూరి అనన్య రెడ్డి మూడో ర్యాంకు సొంతం చేసుకున్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్ లో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి మొత్తం 1,016 మందిని తుది ఫలితాల్లో ఎంపిక చేశారు.

సత్తా చాటిన తెలంగాణ విద్యార్థులు

యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో పాలమూరు మట్టిబిడ్డ మెరిసింది. దోనూరు అనన్య రెడ్డి తొలి ప్రయత్నంలోనే అఖిల భారత స్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. థర్డ్ ర్యాంకు సాధించిన అనన్యకు అభినందనలు వెలువెత్తుతున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన ఆమె ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ మిరాండ హౌస్లో డిగ్రీ పూర్తి చేశారు. డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే సివిల్స్ మీద దృష్టి సారించారు. రోజుకు 12 నుంచి 14 గంటల పాటు కష్టపడి చదివానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. జనగామ పట్టణానికి చెందిన మేరుగు కౌశిక్ 82వ ర్యాంకు సాధించారు. జనగామ జిల్లా రఘునాథపల్లికి చెందిన కొయ్యడ ప్రణయ్ కుమార్ 554 ర్యాంక్ సాధించారు. గత సివిల్స్ లో 885 ర్యాంక్ సాధించి ఇండియన్ రైల్వే మేనేజ్మెంట్ సర్వీస్ లో చేరి శిక్షణ పొందుతున్నాడు. రెండోసారి పట్టుదలతో ఈ ర్యాంక్ సాధించారు. వరంగల్ శివనగర్ వాసి కోటే అనిల్ కుమార్ 764 ర్యాంక్ సొంతం చేసుకున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన క్షేత్రం అడిషనల్ డైరెక్టర్ ఉమా రెడ్డి కుమారుడు జయసింహా రెడ్డి 103వ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. ఆయన ఇప్పటికే ఐపీఎస్ గా కొనసాగుతున్నారు. గీసుకొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన సయింపు కిరణ్ 568 ర్యాంక్ సాధించి అందరిని ఆశ్చర్యపరిచారు.

ముస్తాబైన ఆలయాలు

భద్రాచలంలో కళ్యాణానికి భారీ ఏర్పాట్లు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : శ్రీ రామ నవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. బుధవారం జరిగే కల్యాణ వేడుక కోసం భద్రాచలంలోని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తుల హాజరుకానున్నారు. సీతారాముల కళ్యాణాన్ని నేరుగా వీక్షిస్తే, పాపాలన్నీ తొలగిపోయి అశ్వమేధ యాగం చేసినంత పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఎంతటి విషమ పరిస్థితుల్లోనైనా సత్యం, ధర్మానికి కట్టుబడి ఉండాలనే సందేశాన్ని శ్రీరాముని జీవితం మనకు అందిస్తుందని మంత్రి కొండా సురేఖ అన్నారు. శ్రీరాముడు ఆచరించి చూపిన జీవన ప్రమాణాలు జీవితంలో మనకు ప్రతి దశలోనూ స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. సీతారాముల ఆదర్శ జీవితం భారతీయ కుటుంబ ఔన్నత్యాన్ని చాటుతుందన్నారు. రామరాజ్యం అంటే మతపరమైన రాజ్యం కాదని, ప్రజలే పాలకులైన రాజ్యమని మహాత్మాగాంధీ అన్న మాటలను మంత్రి సురేఖ గుర్తు చేశారు. సంతృప్తిగా జీవించే రాజ్యమే రామరాజ్యమని స్పష్టం చేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పొంచి ఉన్న ముప్పు..

- ప్రధాన రహదారికి పక్కనే ఎండిపోయిన భారీ వృక్షం
- ఎప్పుడు కూలుతుందోనని వాహనదారుల ఆందోళన

నర్సంపేట, అక్షర దర్బార్ : నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై లక్నేపల్లి సమీపంలో ఎండిపోయిన ఓ భారీ వృక్షం వాహనదారులకు భయాదోళనకు గురి చేస్తోంది. పూర్తిగా ఎండిపోయిన భారీ వృక్షం ఎప్పుడు కూలుతుందోనని వారు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ఎండిన చెట్టును అక్కడి నుంచి తొలగించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. విషయాన్ని గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ విశ్వ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా స్థానిక కార్యదర్శికి చెప్పి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఎండిపోయి ప్రమాదకరంగా మారిన చెట్టు

అక్షర దర్బార్ లో ప్రచురితమైన కథనం

రహదారిపై తొలగిన ముప్పు..

- అక్షర దర్బార్ కథనానికి స్పందన..
- రహదారిపై భారీ చెట్టును తొలగించిన అధికారులు

నర్సంపేట, అక్షర దర్బార్:'పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికన ఈ నెల 8న 'అక్షర దర్బార్' దినపత్రికలో ప్రచురితమైన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే ప్రధాన రహదారిపై ప్రమాదంగా ఉన్న ఎండిపోయిన భారీ చెట్టును తొలగించారు. లక్నేపల్లి గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ విశ్వ ప్రసాద్ పత్రికలో వచ్చిన సమస్యకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవడంపై స్థానికులు, వాహనదారులు తహసీల్దార్ విశ్వ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించిన అధికారులు

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

నామినేషన్ల ప్రక్రియకు
సహకరించాలి

- 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- అభ్యర్థుల ఖర్చు రూ.95లక్షలకు మించొద్దు
- వరంగల్ లోక్ సభ నియోజకవర్గం ఆర్వో, కలెక్టర్ ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్: లోక సభ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్పి. ప్రావీణ్య కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆమె నామినేషన్ల ప్రక్రియపై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అంశాలపై కలెక్టర్ కూలంకశంగా వివరించారు. ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లను స్వీకరణ, 26న పరిశీలన, 29న ఉపసంహరణ ఉంటుందని వెల్లడించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నా 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి, నియమ నిబంధనలు, ప్రజా ప్రతినిధ్య చట్టంపై వివరంగా తెలిపారు. అభ్యర్థులు రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్వో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో రామిరెడ్డి, ఈ డిస్ట్రిక్ మేనేజర్ రాజ్ కుమార్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, కాంగ్రెస్ పార్టీ నుంచి ఈవీ శ్రీనివాస్, నిహాల్, బీజేపీ నుంచి అమరేందర్, బక్క హరిశంకర్, నిశాంత్, టీడీపీ నుంచి నాగరాజు, బీఎస్పీ నుంచి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ తో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూ కబ్జాలకు పాల్పడితే
కఠిన చర్యలే..

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- కబ్జా కేసులో కౌన్సిలర్ కొత్త హరిబాబు అరెస్ట్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలో భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. కబ్జాలకు దిగితే ఎవరినైనా వదిలేది లేదని, భూ కబ్జాలకు గురైన బాధితులు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. సామాన్యులకు, పేద ప్రజలకు న్యాయం చేయడమే తమ అభిమతమని వెల్లడించారు. భూ కబ్జాకు యత్నించిన కౌన్సిలర్ కొత్త హరిబాబును మంగళవారం పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. కాసింపల్లికి చెందిన ఓ వ్యక్తికి చెందిన జామాయిల్ తోటను ధ్వంసం చేసి కాపలాదారులపై దాడి భూకబ్జాకు పాల్పడ్డాడని బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి కౌన్సిలర్ కొత్త హరిబాబుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు

బీజేపీలో చేరిన వారికి కండువా కప్పుతున్న రమేష్

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ కార్పొరేటర్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్, మరికొంత మంది బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం బీజేపీలో చేరారు. మడికొండలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్, పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షతులై వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరుతున్నారన్నారు. కేంద్రంలో మరోసారి బీజేపీ సర్కార్ రావడం ఖాయమన్నారు. రాజన్ బాబు, పెంటం సాంబయ్య, మహమ్మద్ రహీంపాషా, దువ్వ శ్రీధర్, గోనెల అన్నమయ్య, పసుల కిషన్, దోమకొండ కిషన్, మునిగాల కాళీదాస్, మునిగాల బాబు, యాకయ్య, బండి వెంకన్న, గడ్డ సదానందం తదితరులు బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు.

సాగు, తాగునీటి ఎద్దడి
నివారణకు తగిన చర్యలు

- స్థాయి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలో సాగు, తాగునీటి ఎద్దడి లేకుండా సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. మంగళవారం జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. సాగు,తాగునీటి ఎద్దడి నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోఆర్డినేటర్ల నియామకం

అక్షర దర్బార్, హైదరాబాద్ : సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్అస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. అందులో భాగంగా ఆసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు. పరకాలకు బండ ప్రకాష్, పాలకుర్తి సిరికొండ మధుసూదనాచారి, మెట్టు శ్రీనివాస్, స్టేషన్ ఘన్ పూర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ వెస్ట్ మర్రి యాదవ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, సుందర్ రాజ్, వరంగల్ ఈస్ట్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట వాసుదేవారెడ్డి, సమ్మారావు, భూపాలపల్లి బస్వరాజు సారయ్య కోఆర్డినేటర్లుగా నియమితులయ్యారు.

పీఏసీఎస్ కేంద్రాల ద్వారానే
ధాన్యం కొనుగోళ్లు జరపాలి

అక్షర దర్బార్ మల్లూర్ : డీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఉన్న శ్రద్ధ జిల్లా ఉన్నతాధికారులకు పీఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై లేదని సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సర్వర్ నాయక్ ఆరోపించారు. మంగళవారం తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండు వారాల కిందే పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సి ఉండగా ఎందుకు ప్రారంభించలేదో చెప్పాలన్నారు. మండలంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలను రద్దు చేయాలని, ఈ కేంద్రాల ద్వారా రైతులను తరుగు పేరుతో దోచుకుంటున్నారని విన్నవించినా పట్టించుకోకుండా ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు వళ్లెంకుంట, మల్లారం గ్రామాల్లో డీసీఎంఎస్ కొనుగోళ్లను ప్రారంభించడం జరిగిందని అసహనం వ్యక్తం చేశారు. 12 పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సొసైటీ అభివృద్ధికి తాము పాటుపడుతున్నట్లుగా వివరించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు డీసీఎంఎస్ కొనుగోలు రద్దు చేసి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.